పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# విత్తువాడు మరియు విత్తనములు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఒక దినాన్న యేసు సరస్సు తీరమున బోధించుచుండగా అనేక మంది ప్రజలు ఆయన మాటలు ఆలకించుటకు వచ్చారు.



అప్పుడు యేసు ఏంచేశాడు?

అందరికి కనబడునట్లుగా ఆయన ఒక
పడవలో ఎక్కి వారికి బోధించాడు.



వారికి అర్థమగునట్లుగా యేసు ఉపమానములు మరియు కథల ద్వారా వారికి దేవుని విషయములను బోధించాడు.



"పొలములో విత్తనములు విత్తువాని" గూర్చిన ఉపమానమును వారికి అర్ధమయ్యేలా ఒక కధలాగా బోధించాడు.



వారు విత్తనములు విత్తువారిని అనేక సార్లు
చూసియున్నారు కనుక ఆ విషయం
వారికి సులభంగా అర్ధమయ్యింది.



కొన్ని విత్తనములు త్రోవప్రక్కన
పడ్డాయి. పక్షులు వచ్చి వాటిని
తినివేసాయి.



కొన్ని విత్తనములు రాతినేలను పడ్డాయి, అవి వెంటనే మొలిచాయి గాని సూర్యుడు ఉదయించినపుడు అవి మాడి వేరులేనందున ఎండిపోయాయి.



కొన్ని విత్తనములు ముండ్లపొదలలో
పడ్డాయి, ముండ్లపొదలు ఎదిగి
వాటిని అణచివేసాయి కనుక
అవి ఫలింపలేదు.



మరికొన్ని విత్తనములు మంచి నేలను పడి
విస్తారముగా ఫలించాయి. దానిని చూచిన ఆ
రైతు చాలా సంతోషించి ఉంటాడు.



యేసు ఈ ఉపమానమును పూర్తిచేసిన తరువాత శిష్యులు ఆయన వద్దకువచ్చి, "నీవు ఉపమానరీతిగా ఎందుకు మాటలాడుచున్నావు?" అని అడిగారు.



దేవునిని నిజముగా ప్రేమించువారికి ఆయనను అర్ధముచేసుకొనుటకు ఉపమానములు సహాయపడతాయని యేసు చెప్పాడు. దేవునిని ప్రేమించని వారు ఉపమానములను అర్ధము చేసుకోలేరు అని కూడా చెప్పాడు.



యేసు ఉపమాన భావమును తెలిపాడు.
విత్తనము దేవుని వాక్యము. త్రోవప్రక్కన పడ్డ
విత్తనములేవనగా వాక్యమును విని గ్రహించనివారు.




సాతాను వారి హృదయములోనుండి
వాక్యమును యెత్తికొనిపోతాడు.

రాతినేలను పడ్డ విత్తనములేవనగా దేవుని వాక్యమును విని వెంటనే దానిని అంగీకరించువారు, అయితే వేరులేనందుచేత శ్రమలు కలుగునపుడు వారు అభ్యంతరపడతారు.



సంతోషంతో యేసును అంగీకరించి ఆయనను వెంబడించిన వీరే, దేవునికి దూరమై ఆయనకు విధేయత చూపరు. దేవుని వెంబడించుటలో వెల చెల్లించుటకు వారు ఇష్టపడరు. వారు దేవునికంటే తమ స్నేహితులను సంతోషపరచుటకు ప్రయత్నిస్తారు. ఎంత విచారకరం!



ముండ్లపొదలలో పడ్డ
విత్తనములేవనగా వారు
దేవుని వాక్యమును
అంగీకరిస్తారు గాని,
ధనవ్యామోహముచేత వారు
దేవునికి దూరమైపోతారు.
వారి జీవితాలలో దేవునికి
చోటులేదు.



మంచి నేలను పడిన విత్తనములేవనగా మంచి మనస్సుతో
వాక్యమును విని గ్రహించువారు. వారి జీవితములు
మార్పుచెందుతాయి. వారు దేవునిని ఘనపరచి
ఆయనను మాత్రమే సేవిస్తారు.



అనేకమంది ప్రజలు ఆయనను వెంబడించి దేవునిని సంతోషపరచుటకు సిద్ధపడ్డారు. దేవుని అర్థము చేసుకొని ఆయనకు విధేయత చూపుటకు యేసు చెప్పిన ఉపమానములు సహాయపడ్డాయి.



# విత్తువాడు మరియు విత్తనములు

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **13**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.